కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి

- బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు
- అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లోకి చేరికలు

మిర్యాలగూడ: గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

మిర్యాలగూడ, నవంబర్ 22: బీఆర్ఎస్ కార్యకర్తలు పార్టీ గెలుపు కోసం సైనికుల్లా పనిచేయాలని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు పిలుపునిచ్చారు. బుధవారం దామరచర్ల మండలం కొత్తపేట తండాకు చెందిన 25 కుటుంబాలు సీపీఎం, కాంగ్రెస్, పార్టీలకు రాజీనామా చేసి ఎమ్మెల్యే భాస్కర్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లోకి చేరారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో డీసీఎంఎస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, సర్పంచ్ శాంతిప్రకాశ్‌నాయక్, ఉపసర్పంచ్ నాగునాయక్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు సైదానాయక్‌ల ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లోకి చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి ఎమ్మెల్యే భాస్కర్‌రావు బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి తనకు హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో ధనావత్ శ్రీను, ధనావత్ రాజేందర్, ధనావత్ భద్రు, సురేష్, గాసు, సోమా, సూర్య, బాలోజి ఉన్నారు.

కాంగ్రెస్‌కు రాజీనామా చేసి...

మిర్యాలగూడ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కంచుగట్ల లింగయ్యయాదవ్ ఆ పార్టీకి రాజీనామా చేసి బుధవారం ఎమ్మెల్యే భాస్కర్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లోకి చేరారు. మండలంలోని తుంగపహాడ్‌కి చెందిన లింగయ్యయాదవ్‌తో పాటు శ్రీకాంత్, నందిపాటి కిరణ్, రెమడాల చంద్రం, బొడ్డుపల్లి అజయ్, కంచుగట్ల రవికుమార్, మచ్చ మురళి, కందుకూరి మధుతో పాటు మరో 100 మంది కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి ఎమ్మెల్యే భాస్కర్‌రావు బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు మట్టపల్లి సైదులు యాదవ్, నాయకులు సజ్జల శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ బత్తుల లక్ష్మయ్య, ఫణికుమార్ పాల్గొన్నారు.

బీజేపీని వీడి...

పట్టణంలోని ప్రకాశ్‌నగర్‌కు చెందిన 20 మంది బీజేపీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లోకి చేరారు. బుధవారం పట్టణంలోని 19వ వార్డు బీఆర్ఎస్ ఇన్‌చార్జి ఐల వెంకన్న ఆధ్వర్యంలో పోతుల శ్రీనివాస్, ధనావత్ బాలు, సతీష్, రామకృష్ణ, పండు, శ్రీనివాస్, షరీఫ్, సాయికుమార్, విజయభాను, పరమేష్, నాగేందర్, తిరుమలేష్, నాగేందర్, నానితో సహా 20 మంది బీఆర్ఎస్‌లో చేరారు. వారికికి గులాబీ కండువాలు కప్పి ఎమ్మెల్యే భాస్కర్‌రావు బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, వైస్ చైర్మన్ కుర్ర విష్ణు, పట్టణ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్‌గౌడ్, నాయకులు తేలుకుంట్ల శేఖర్, సత్యం, రమావత్ బాబునాయక్, భిక్షం, ఐల శ్రీను, అంజి, శివ, అమరోజు శ్రీను తదితరులున్నారు.

ఎమ్మెల్యే చిరుమర్తి గెలుపు కోరుతూ ఇంటింటి ప్రచారం

కట్టంగూర్‌లో చిరుమర్తి లింగయ్యకు మద్దతుగా ప్రచారం చేస్తున బీఆర్ఎస్ శ్రేణులు

చిట్యాల 3వ వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కట్టంగూర్, నవంబర్ 22 : నకిరేకల్ బీఆర్ఎస్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్యకు మద్దతుగా బుధవారం కట్టంగూర్‌లో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటి నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు ప్రజల వద్దకు వెళ్లి చిరుమర్తి లింగయ్యకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. మాజీ ఉప సర్పంచ్ అంతటి శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు బొల్లెద్దు యాదయ్య, మేకల రమేశ్, రెడ్డిపల్లి మనోహర్, మేడి రాములు, దాసరి ప్రవీణ్, పొడిచేటి సైదులు, యాదయ్య, రామకృష్ణ, గణేశ్, పోగుల నర్సింహ పాల్గొన్నారు.

చిరుమర్తికి ఓటేసి గెలిపించాలి

చిట్యాల : చిట్యాల మున్సిపాలిటీతోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు,ప్రజాప్రతినిధులు ఇంటింటికీ తిరిగి చిరుమర్తికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డులో కౌన్సిలర్ జిట్ట పద్మాబొందయ్య, కోఆప్షన్ సభ్యుడు జమీరుద్దీన్, జంగయ్య, కమురుద్దీన్, చిన్న లింగయ్య, 3వ వార్డులో మార్కెట్‌కమిటీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మెండె సైదులు, కౌన్సిలర్లు శేపూరి రవీందర్, బెల్లి సత్తయ్య, కోఆప్షన్ సభ్యుడు పాటి మాధవరెడ్డి, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య, గుండెబోయిన సైదులు, ఆవుల ఆనంద్, చిత్రగంటి ప్రవీణ్, ఎండీ యాసిన్ పాల్గొన్నారు. ఎంపీపీ కొలను సునీతావెంకటేశ్ పేరెపల్లి గ్రామంలో ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు శివ, ఉపసర్పంచు ఆనగంటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీకి పాస్టర్ల మద్దతు

దేవరకొండ, నవంబర్ 22: రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమంలో దూసుకుపోతున్న బీఆర్ఎస్ పార్టీకే తమ మద్దతు ఉంటుందని పాస్టర్లు తీర్మానించారు. బుధవారం ఎమ్మెల్యే రవీంద్రకుమార్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గుత్తా అమిత్‌రెడ్డిని కలిశారు. కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌ను నాలుగో సారి ఎమ్మెల్యేను చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు నైనావత్ కిషన్‌నాయక్ ఉన్నారు.

అభివృద్ధే బీఆర్ఎస్ లక్ష్యం

దేవరకొండరూరల్: అభివృద్ధే లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ ముందుకు సాగుతుందని ఆ పార్టీ జిల్లా నాయకుడు మునికుంట్ల వెంకట్‌రెడ్డి అనారు. బుధవారం మండలంలోని కొండభీమనపల్లిలో ఎమ్మెల్యే రవీంద్రకుమార్ గెలుపు కోసం విస్తృత ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కళ్యాణ్ నాయక్, కడారి సైదులు, తిరుపతయ్యతో పాటు పలువురు పాల్గొన్నారు.

సీపీఐ నుంచి బీఆర్ఎస్‌లోకి...

దేవరకొండరూల్: మండలంలోని పడమటిపల్లిలో సీపీఐకి చెందిన 20 కుటుంబాలు పీఏసీఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లోకి చేరాయి. వారికి గులాబీ కండువాలు కప్పి పల్లా బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. శ్రీకాంత్‌రెడ్డి, పల్లెపర్వతాలు, గిరి, యాదయ్య ఉన్నారు.

ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌కు మద్దతు తెలుపుతున్న పాస్టర్లు, పక్కన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గుత్తా అమిత్‌రెడ్డి

కొండభీమనపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ జిల్లా నాయకుడు మునికుంట్ల వెంకట్‌రెడ్డి

అనుముల మండలం యాచారంలో ప్రచారం చేస్తున్న జడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు

ఎమ్మెల్యే భగత్ గెలుపుతోనే నియోజకవర్గ అభివృద్ధి

- జడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు

హాలియా, నవంబర్ 22: బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే భగత్‌కుమార్ గెలుపుతోనే నాగార్జునసాగర్ నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని జడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు అన్నారు. బుధవారం అనుముల మండలం యాచారంలో ఇంటింటి బీఆర్ఎస్ పార్టీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. మోడల్ బ్యాలెట్ బాక్స్‌తో ప్రచారం నిర్వహించారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి భగత్‌కుమార్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఇస్రాజ్ గోవింద్, గుంజ అంజయ్య, సింగారపు పెద ఎల్లయ్య, ముండ్ల రామలింగయ్య, సైదమ్మ, ముత్యాల, ఇరిగి రఘు,సిద్దు, ఇరిగి శివ, చందు తదితరులున్నారు.

జాతీయ స్థాయి బేస్‌బాల్ పోటీలకు ఎంపిక

మిర్యాలగూడ, నవంబర్ 22: జాతీయ స్థాయి బేస్‌బాల్ పోటీలకు మిర్యాలగూడకు చెందిన పవిత్ర, దాసరి బిందు, నరవుల మమత, అక్షర, గుత్తి శివకుమార్‌ను ఎంపికైనట్లు బేస్‌బాల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు అమరావతి సైదులు, చిర్ర మల్లేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నవంబర్ 9న మెదక్‌జిల్లా మనోహర్ బాదులో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి జాతీయ స్థాయిలో పోటీలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఈనెల 23 నుంచి 27వ తేదీ వరకు పంజాబ్‌లో జరిగే 36వ సీనియర్ నేషనల్ బేస్ బాల్ తెలంగాణ తరుపున ప్రాతినిధ్యం వహించబోతున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా క్రీడాకారులను జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్ర మల్లేష్, జేత్యాతండా గ్రామ సర్పంచ్ పాశం నరసింహారెడ్డి, పీఈటీలు శంకర్, స్వామి, కుమార్, మహేష్, పవన్, రవి, పిడి వరమ్మ, మౌనిక, శోభ అభినందించారు.

బీఎల్ ఓలు ఓటర్ స్లిప్‌లను పంపిణీ చేయాలి

- తహసీల్దార్ రాములు

చందంపేట, నవంబర్ 22: మండలంలోని ఆయా గ్రామాల బీఎల్ఓలు వంద శాతం ఓటర్ స్లిప్‌లను పంపిణీ చేయాలని తహసీల్దార్ రాములు సూచించారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన బీఎల్ఓల సమావేశలో ఆయన మాట్లాడారు. ఇప్పటివరకు 80శాతం ఓటర్ స్లిప్‌ల పంపిణీ పూర్తయిందని తెలిపారు. బీఎల్ఓలు అందుబాటులో ఉంటూ ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని ఆదేశించారు. చందంపేట మండలంలోని 28 గ్రామపంచాతీలలోని 43 బూతులలో సుమారు 29400 మంది ఓటర్లకు సంబంధించిన స్లిప్‌లను అందజేసినట్లు తెపారు. ఈ సమావేశంలో ఆర్ఐ నజీర్, అనిల్, ఆయా గ్రామాల బీఎల్ఓలు పాల్గొన్నారు.

AL-MADINA COLLEGE OF EDUCATION.(B.Ed.)
(Recognised by the NCTE & Affiliated to Mahatma Gandhi University.)
Kesharajupally (v), Thipparthy (M), Nalgonda (Dist), Cell No:-9849330320, 8074998913.
College Code - ALMN

B.Ed. SPOT ADMISSIONS 2023-2024

The following candidates are not reported till today i.e.23/11/2023 .If they are not reported on or before01/12/2023 their admissions will be treated as cancelled and alloted to spot admissions on 02/12/2023.

Sl. No	Rank	H.T.No.	Name	CAT	SEX	CATEGORY	METHOD
1	18005	2335501141	DHIRAVATH SANDEEP	ST	M	REG-ST-UNR-GEN	PHYSICAL SCIENCE
2	22754	2335102025	SARAVATH JAHAN	BC-E	F	REG-BCA-OU-FEMALE	PHYSICAL SCIENCE
3	24210	2335501179	BOBBALI VAMSHI	BC-D	M	REG-BCD-OU-GEN	BIOLOGICAL SCIENCE
4	1570	2335101355	AMATUL HASEEB HIBA	BC-E	F	REG-OPEN-UNR-GEN	SOCIAL STUDIES
5	15319	2315301338	K VINODA	ST	F	REG-BCB-OU-FEMALE	SOCIAL STUDIES
6	15636	2315601078	KANDUKURI SUSHMITHA	SC	F	REG-SC-OU-FEMALE	SOCIAL STUDIES
7	24471	2316602156	BOINI JYOSHNA	SC	F	REG-SC-OU-FEMALE	SOCIAL STUDIES

Note : All the vacancies will be filled throgh spot admissions as per the guidelines issued by the CONVENER ED-CET- 2023 Admissions on 02/12/2023 may attend spot admissions on 02/12/2023 Between 10.00 A.M.To 5.00 P.M Bring All Original Certificates to Attend at the college Office along with Prescribed Fee of Government of Telangana.

Sd/- **Correspondent.**

DON BOSCO COLLEGE OF EDUCATION
AKKALAIGUDEM, DON BOSCO NAGAR, SLBC, NALGONDA - 508004 (T.S)
COLLEGE CODE : 4335

The following candidates are not reported in the college as per given schedule time by the convener i.e 17-11-2023. If they fail to report the college on are before 01-12-2023 their admission is treated as cancelled and the same may be filled under spot admission as per merit on 02-12-2023.

LIST OF NOT REPORTED STUDENTS

SL NO	RANK	HT NO	NAME	METHODOLOGY	CATEGORY	DETAILS OF ALLOTMENT
1	5502	2325102247	GUDUGUNTLA SHIVA	BIOLOGICAL SCIENCE	SC	REG_OPEN_OU_GEN
2	8677	2315602138	TEKULA YAMUNA	BIOLOGICAL SCIENCE	SC	REG_OPEN_OU_FEMALE
3	2424	2315104093	YERRABOINA SOUMYA	SOCIAL STUDIES	BC-D	REG_BCA_UNR_GEN
4	23331	2315501012	KONDABOINA MANJULA	SOCIAL STUDIES	BC-D	REG_BCD_OU_FEMALE
5	25702	2315301292	PALAKURI SARITHA	SOCIAL STUDIES	BC-B	REG_BCB_OU_FEMALE

NOTE: Spot admissions will be made on 02-12-2023 between 10:00 Am to 5:00 Pm. Eligible candidates may attend the college with all original Certificates along with prescribed fee of Govt. of Telangana Contact NO's : 94902 40040, 83096 73488

Sd/- **Correspondent.**